## 1కొరింథీ. 14వ అధ్యాయములో మెలికవంటిది (ఖైయసం) వున్నదా, మౌనముగా వుండాల్సినదెవరు?

Key Term
**chiasm**
A-B-C-C-B-A

**అవును ఇక్కడ ఒక అందమైన మెలిక వున్నది.**భాషా ప్రయోగ నిర్మాణమందు, గ్రీకు అక్షరము 'ఖి', 'ఎక్స్' సమాంతరార్ధముగా వుంటుంది. (i.e. ABBA or ABCBA or ABCCBA). పౌలు కొరింథీ సంఘములో వున్న క్రమహీనతను గూర్చి కలవరమును గూర్చి తెలియచేస్తున్నాడు. 1కొరింథీ. 14:34-40లో వున్న పౌలుయొక్క నిర్మాణక్రమమును గూర్చి పరిశీలించండి.



చెయ్యి - ఎ
మోచెయ్యి - బి
భుజము - సి
భుజము - సి
మోచేయి - బి
చెయి - ఎ

| | | |
|---|---|---|
| **14:26 - ముఖ్యాంశ పరిచయం - "సమస్తం సంఘక్షేమాభివృద్ధి కొరకు"** | | |
| 14:28 - భాషలు నిశ్శబ్దం | - | ఎ |
| 14:30 - ప్రవచనము నిశ్శబ్దం | - | బి |
| **14:33 - ముఖ్యాంశ పునరుద్ఘరుణ - దేవుడు సమాధానమునకే కర్తగాని అల్లరికి కాడు** | | |
| 14:34 - స్త్రీలు నిశ్శబ్ధం | - | సి |
| 14:36 - స్త్రీలు మాట్లాడవచ్చు | - | సి |
| **14:37-38 - ముఖ్యాంశ పునరుద్ఘరుణ - ప్రభువు ఆజ్ఞ - తెలియకుండుట** | | |
| 14:39 - ప్రవక్తలు మాట్లాడవచ్చు | - | బి |
| 14:39 - భాషలు మాట్లాడవచ్చు | - | ఎ |
| **14:40 - ముఖ్యాంశముతో ముగింపు - 'సమస్తము క్రమముగాను మర్యాదగాను'** | | |

## పౌలు ఆరాధన క్రమమునుగూర్చి నాలుగు ముఖ్యాంశాలు ప్రస్తావించాడు

### ఆధ్యాత్మిక సవరణలో మూడు గుంపులవారిని మౌనముగా ఉండమని ఆదేశించాడు

కొరింథీలో వున్న సంఘమందు అనేక సమస్యలు వుండినవి. వాటిని ఒకొక్కటిగా పౌలు పరిష్కరిస్తూ వచ్చాడు. కొద్దిమంది తాము ఆత్మీయులమని భావిస్తూ , సంఘములో ప్రతి ఒక్కరూ ఏ విధముగానైనా మాట్లాడవచ్చనే స్వేచ్ఛను కల్పించారు. ఈ స్వేచ్ఛ గొప్ప కలవరానికి క్రమహీనతకు దారితీసింది. కాబట్టి పౌలు ఆ సమయంలో కొద్దిమంది భాషలు మాట్లాడుటలోను, ప్రవచించుటలోను, ఊరికే మాట్లాడుటలోను కొన్ని హద్దులను ఏర్పరిచాడు. అట్టివారి విషయమై పౌలు 'సిగాటో' అనే పదాన్ని వుపయోగించాడు. ఎందుకంటే వారు బహు విభేదానికి కారకులయ్యారు. కావున పౌలు ఆ మూడు గుంపులవారిని "మౌనంగా వుండమని" ఆదేశించాడు.

**పౌలు సన్యాసవైఖరిని సరిచేస్తు మూడు గుంపులవారికి స్వేచ్ఛనిచ్చాడు**

సన్యాస వైఖరి గలవారు ప్రతి స్వేచ్ఛను నిర్బంధించుచూ, ప్రవచించుట భాషలు మాట్లాడుటను నిలిపి వేయగోరారు. స్త్రీలు మాట్లాడుట అవమానకరమని వారు భావించారు. కాబట్టి పౌలు అట్టి సన్యాసులను 'దేవుని వాక్యము మీయొద్ద నుండియే బయలువెళ్లెనా?' మీయొద్దకు మాత్రమే వచ్చెనా? అంటూ 36 వచనములో గద్దిస్తూ స్త్రీలకున్న నిర్భంధమును ఎత్తివేసాడు. 39వచనములో వున్న మెలికను సరిచేస్తూ భాషలు మాట్లాడుటకును ప్రవచించుటకును స్వేచ్ఛను కల్పించాడు.

**సమస్య సంపూర్తిగా పరిష్కరించబడింది**

పౌలు కొరింథీ సంఘములో వున్న క్రమహీనతను సరిచేసి కార్యనిర్వాణ పద్ధతిని ఏర్పాటుచేసాడు. భాషలు మాట్లాడేవారికి (స్త్రీలు పురుషులు) ఒక క్రమము, ప్రవచించువారికి (స్త్రీలు పురుషులు) ఒక క్రమము, ఊరికే మాట్లాడే అంతరాయం కలిగించే స్త్రీలకు ఒక క్రమము ఏర్పాటుచేసాడు. ఈ కార్యప్రణాళికంతయు దేవుని వుద్దేశానుసారమై సంఘములో అర్ధవంతముగాను, క్రమముగాను, జ్ఞానయుక్తముగాను దైవారాధన జరిగించుటకు దోహదపడింది.

**ముగింపు**

పౌలు ప్రవేశపెట్టిన ఈ ఏర్పాటు కొరింథీ సంఘములో ఒక ఐక్యతను సమాధానమును తీసికొచ్చింది. పౌలు రెండు ముఖ్య గుంపులద్వారా (ఆత్మావరణ, సన్యాసవాదన) తలెత్తిన ఈ గందరగోళాన్ని చక్కగా పరష్కరించాడు. పౌలు మొదటిగా భాషలు, ప్రవచనాలు, ప్రశ్నించే స్త్రీలు వంటివారికి పరిమితులు ఏర్పరచి క్రమపరిచాడు. పిమ్మట సన్యాసమతస్తులను సరిచేసే ఈ మూడు గుంపుల వారికి స్వేచ్ఛనిచ్చాడు.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?